క్రీడలకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం

మంత్రి పొన్నం ప్రభాకర్



క్రికెట్ టోర్నీని ప్రారంభిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్

అంబర్‌పేట్: రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు ప్రత్యేక ప్రాధ న్యత కల్పిస్తున్నదని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. గురువారం సీఎఫ్ఐ చైర్మన్, మాజీ ఎంపీ వి.హనుమంతరావు ఆధ్వర్యంలో 23వ రాజీవ్‌గాంధీ ఆల్ ఇండియా అండర్–19 టీ–20 క్రికెట్ చాంపి యన్ షిప్ టోర్నీకి అంబర్‌పేట్‌లోని జలమండలి క్రికెట్ గ్రౌండ్‌లో చేపట్టారు. ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి పొన్నం టోర్నీని ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ... క్రీడాకారులకు తమ ప్రతిభను చాటుకునేందుకు ఇలాంటి టోర్నీలు ఎంతో దోహద పడుతుయన్నారు. హెచ్ మాట్లాడుతూ... యువత చదువుతో పాటు క్రీడాలపై ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. ఈ టోర్నీలో శ్రీలంక, మలేషియాతో పాటు దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందని క్రికెట్ జట్లు పాల్గొన్నాయి. కార్యక్రమంలో ఆర్గనైజింగ్ సెక్రటరీ శంభుల శ్రీకాంత్‌గౌడ్, ప్రతినిధులు సయ్యాద్ సాదిక్ భాషా, అమర్‌జిత్ కుమార్, అది ఆవినాష్, రజినీకాంత్, కాంగ్రెస్ నాయకులు ఆర్. లక్ష్మణ్‌యాదవ్, బొల్లు కిషన్, జ్ఞానేశ్వర్‌గౌడ్, దిడ్డి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలాల్లోని పేదల గుడిసెల కూల్చివేత దారుణం

- పేదలపై అక్రమ కేసులు ఎత్తి వేయాలి
- గుడిసె వాసులకు పట్టాలు ఇవ్వాలి
- తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక



గోల్కొండ చౌరస్తాలో నిరసన ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

ముషీరాబాద్: ప్రభుత్వ స్థలాల్లో గుడిసెలు వేసు కున్న గుడిసె వాసులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని, వేసుకున్న గుడిసెలను కూల్చి వేయడాన్ని నిరసిస్తూ తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో గురువారం గోల్కొండ చౌరస్తాలో నిరసన ర్యాలీ నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన సీఐటీయూ నగర కార్యదర్శి ఎం .వెంకటేష్ మాట్లాడుతూ... రాష్ట్రంలో వివిధ జిల్లాల్లో పేదలు కనీసం ఇంటి స్థలం కూడా లేకుం డా ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ప్రభుత్వ స్థలాల్లో గుడిసెలు వేసుకొని గత ఆరు నెలలుగా నివాసాలు ఉంటున్నారని తెలిపారు. ఈ నెల 16న జగిత్యాలలోని పట్టణ శివారులో గుడిసెలు వేసు కున్న గుడిసె వాసులపై రెవెన్యూ అధికారులు, పోలీసు యంత్రాంగం దౌర్జన్యంగా గుడిసెలు కూల్చేసి గుడిసెవాసులపై నాన్ బెయిలబుల్ కేసులు పెట్టడం అన్యాయం అన్నారు. అదే విధంగా కోరుట్ల, వరంగల్, మహబూబాబాద్, పెద్దపల్లి లలో ఇదేవిధంగా గుడిసెలు కూల్చివేసి అక్రమ కేసులు పెట్టారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షాన ఉండకుండా కబ్జాదారుల పక్షాన నిలుస్తుందని విమర్శించారు. ఐద్వా రాష్ట్ర అధ్య క్షురాలు అరుణ జ్యోతి, వృత్తి సంఘాల నగర కన్వీ నర్ నరేష్, ఆవాజ్ నగర కార్యదర్శి పాషా, డీవై ఎఫ్ఐ నగర అధ్యక్షులు ఆష్మీ తదితరులు మాట్లా డారు. ఐద్వా నగర కార్యదర్శి నాగలక్ష్మి, వరలక్ష్మి, కుమారస్వామి, సి.మల్లేష్, జి.రాములు, ఎం.సత్య నారాయణ, అజయ్‌బాబు, శ్యామలీల, రమేష్, కామేష్‌బాబు, కృష్ణస్వామి పాల్గొన్నారు.

రవాణా రంగ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసిన సతీష్‌కుమార్, హరికృష్ణ తదితరులు

కవాడిగూడ: రవాణా రంగంలోని కార్మికులు ఎదు ర్కొంటున్న సమస్యలను పరిష్కరించి వారి భద్రత కోసం ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని గురువారం తెలంగాణ రాష్ట్ర క్యాబ్స్ ప్రొటెక్ట్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కె. సతీష్ కుమార్ ఆధ్వర్యంలో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాక ర్‌ను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. అనం తరం సతీష్ కుమార్ మాట్లాడుతూ... ప్రైవేటు రవా ణా రంగంలో చాలీచాలని ఆదాయంతో కుటుంబ బాధ్యతలు నెట్టుకొస్తున్న ప్రైవేటు డ్రైవర్లకు ప్రత్యేక సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని, గ్రీన్‌ట్యాక్స్, బార్డర్ ట్యాక్స్‌లను తగ్గించి డ్రైవర్లను ఆదుకోవాల న్నారు. 2014వ సంవత్సరం తరువాత గడువు ముగిసిన రిసిప్రోకల్ ఒప్పందాన్ని పునరుద్ధరించా లన్నారు. గత ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వేలో ట్యాక్స్ ప్లేట్ నెంబర్‌తో కారు కలిగి ఉంటే తెల్లరేషన్ కార్డును రద్దుచేయడంతో డ్రైవర్లు అనేక ఇబ్బందులకు గురయ్యారని, ఈ విష యంపట్ల రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించి డ్రైవర్లకు తగిన న్యాయం చేసి, రద్దయిన తెల్లరేషన్‌కార్డులను పునరుద్ధరించాలని కోరారు. కార్యక్రమంలో హైద రాబాద్ ఇన్‌చార్జి హరికృష్ణ, జిల్లా అధ్యక్షుడు ఎం.న రేష్ తదితరులు పాల్గొన్నారు.

అద్దంకి దయాకర్ పట్ల కాంగ్రెస్ వైఖరి సరికాదు



అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న మాల మహానాడు నాయకులు

కవాడిగూడ: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవం త్‌రెడ్డి అద్దంకి దయాకర్‌కు ఇచ్చిన మాట నిలబెట్టుకో వాలని జాతీయ మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ డిమాండ్ చేశారు. అద్దంకి దయాకర్‌ను పదే పదే కాంగ్రెస్ పార్టీ అవమానిం చడం సమంజసం కాదన్నారు. టీపీసీసీ అధికార ప్రతినిధి అద్దంకి దయాకర్ పేరును ఎమ్మెల్సీ అభ్యర్థి గా ప్రకటించి చివరి నిమిషంలో ఆయన పేరును మార్చి తెలంగాణ ఉద్యమకారునికి కాంగ్రెస్ పార్టీ తీరని అన్యాయం చేస్తున్నదని ఆయన ఆరోపిం చారు. అద్దంకి దయాకర్‌ను కాంగ్రెస్ పార్టీ అవమా నించడాన్ని నిరసిస్తూ గురువారం లోయర్ ట్యాం క్‌బండ్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద జాతీయ మాలమహానాడు తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించారు. ఈ నందర్భంగా పిల్లి సుధాకర్ మాట్లాడుతూ... 2014 నుంచి 2024 వరకు అద్దంకి దయాకర్ రాజకీయ ప్రస్థానంలో ప్రతి ఎన్నికల సందర్భంలో ఆయన రాజ కీయ ఎదుగుదలను అడ్డుకోవడానికి కొన్ని శక్తులు పని చేస్తున్నాయని, వారు ఎవరో, వాటి కారణాలు ఎంటో కాంగ్రెస్ అధిష్టానం బయటపెట్టాలని డిమాండ్ చేశారు. రాహుల్‌గాంధీ, సోనియాగాంధీ, మల్లికార్జున కార్గేలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంపై దృష్టిపెట్టాలని విజ్ఞప్తి చేశారు. లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీలో ప్రజా స్వామ్యం ప్రశ్నగానే మిగిలిపోతుందన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉద్దండపురం సత్యనారాయణ, ఉపాధ్యక్షులు దారాసత్యం, వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్ర శేఖర్, అధికార ప్రతినిధి బ్యాగరి వెంకటస్వామి, మహిళా కన్వీనర్ ఇందిరా, గ్రేటర్ హైదరాబాద్ అధ్య క్షులు నీలం చిరంజీవి, నేతలు రవికాంత్, కిరణ్, అను పాల్, రాజేష్, రవికుమార్, సాల్మన్‌రాజు, ప్రసాద్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

విజయగణపతి ఓంకారేశ్వర ఆలయ ప్రాంగణం శుభ్రం



ఆలయ పరిసరాలను శుభ్రం చేస్తున్న కవాడిగూడ కార్పొరేటర్ రచనశ్రీ, బీజేపీ నాయకులు

కవాడిగూడ: అయోధ్య రామమందిరంలో శ్రీరా ముడి విగ్రహం ప్రాణప్రతిష్ఠాపన కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై ప్రత్యేక పూజలు నిర్వహించి విజయవంతం చేయాలని కవాడిగూడ కార్పొరేటర్ జి.రచనశ్రీ భక్తులకు పిలుపునిచ్చారు. అయోధ్యలో శ్రీరాముడి విగ్రహం ప్రతిష్ఠ నేపథ్యం లో దేశవ్యాప్తంగా ఉన్న అన్ని దేవాలయాలలో పరి సరాలను పరిశుభ్రం చేయాలని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపుమేరకు గురువారం కవాడిగూడ డివి జన్ పరిధిలోని బండమైసమ్మ నగర్, విజయగ ణపతి ఓంకారేశ్వర, దేవాలయంలో కార్పొరేటర్ రచనశ్రీ, బీజేపీ ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు, సెన్సార్ బోర్డు కమిటీ సభ్యులు గంట శ్రీనివాస్, బీజేపీ రాష్ట్ర నాయకులు జి.వెంకటేష్, పరిమళకు మార్, బీజేపీ నగర కార్యవర్గ సభ్యులు భువనగిరి చంద్రశేఖర్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొని ఆలయం పరిసరాలను ఊడ్చి శుభ్రం చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రచనశ్రీ మాట్లాడు తూ.. ఈ నెల 22వ తేదీన అయోధ్యలో రాముడి విగ్రహాన్ని ప్రధాని మోదీ ప్రాణప్రతిష్ఠ చేస్తున్న సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రజలు ప్రతి ఇంట్లో ప్రత్యేక పూజలతోపాటు ఐదు రామజ్యో తులను వెలిగించాలని ఆమె కోరారు. ఆలయ కమిటీ సభ్యులు భువనగిరి నవీన్, బీజేవైఎం నాయకులు అనిల్, బీజేపీ నాయకులు, కార్యక ర్తలు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యం

- నాణ్యత, ప్రమాణాలు పాటించకుంటే సహించం
- సత్వరమే పూర్తిచేసి వినియోగంలోకి తీసుకురావాలి
- అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్



అధికారులతో కలిసి డ్రైనేజీ పైప్‌లైన్ పనులను పర్యవేక్షిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

నల్లకుంట: నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాల్లో చేపట్టిన అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు లోపిస్తే సహించేది లేదని... ప్రమాణాలను పాటించే విషయం లో ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలని ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ జీహెచ్ఎంసీ, జలమండలి అధికారులకు సూచించారు. గురువారం నల్లకుంట డివిజన్ పరిధిలోని బ్రాహ్మణ హాస్టల్ వీధి, బాయమ్మ లేన్‌లో ఎమ్మెల్యే పాద యాత్ర చేపట్టారు. అక్కడ రూ. 60 లక్షల అంచనా వ్యయంతో చేపట్టిన డ్రైనేజీ పైప్‌లైన్ నిర్మాణ పనులను పర్యవేక్షించారు. అలాగే జలమండలి శివం సెక్షన్ మేనేజర్ రోహిత్, జీహెచ్ఎంసీ డీఈ ప్రవీణ్‌తో సమావేశమయ్యారు. అభివృద్ధి పనుల పురోగతిపై ఆరాతీసి అధికారులకు పలు సూచనలు చేశారు. అభివృద్ధి పను లను వేగవంతంగా పూర్తి చేయించి ప్రజల వినియోగంలోకి తీసుకురావాలని సూచిం చారు. ఈ సందర్భంగా పాద యాత్రలో ఎమ్మెల్యే స్థానికులతో మాట్లాడి స్థానికంగా నెలకొన్న సమస్యలు అడిగి తెలుసుకు న్నారు. తన దృష్టికి వచ్చిన సమస్యల సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకుం టానని చెప్పారు. పాదయాత్రలో నర్సింహ బస్తీ అధ్యక్షుడు ఎం.భూపతినాథ్, బీఆర్ ఎస్ నాయకులు వనం రమేష్, భాస్కర్ గౌడ్, సి.హెచ్.సాయి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

నేడు, రేపు కులగణనపై జాతీయ సెమినార్

కాచిగూడ: ఆల్ ఇండియా ఓబీసీ స్టూడెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 19, 20 తేదీల్లో కులగణన, సామాజిక న్యాయం అనే అంశంపై యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్‌లో నేషనల్ సెమినార్ నిర్వహించనున్నట్లు అసోసియేషన్ జాతీయ అధ్యక్షుడు జి.కిరణ్ కుమార్, జాతీయ కార్యదర్శి ఎస్.సాయి కిరణ్ తెలిపారు. విద్యావేత్తలు, మేధావులు, రాజకీయ ప్రముఖులు, సామాజిక కార్యక ర్తలు పాల్గొని కులగణనపై చర్చిస్తారన్నారు. వర్చువల్ మోడ్‌లో కూడా జరుగనున్న ఈ సెమినార్‌లో ప్రముఖ విధాన రూపకర్త సామ్ పిట్రోడా, ద్రావిడ కళగం కార్యదర్శి కె.వీరమణి, డీఎంకే రాజ్యసభ సభ్యుడు పి.విల్సన్, స్వరాజ అభియాన్ అధ్యక్షుడు యోగేంద్ర యాదవ్, ప్రొఫెసర్ ఇ.వెంకటేశం, ఆళ్ల రామకృష్ణ తదితరులు పాల్గొని ప్రసం గిస్తారని తెలిపారు.


ఓటరు నమోదును సద్వినియోగం చేసుకోండి

అంబర్‌పేట్: ఈ నెల 20, 21వ తేదీల్లో ఓటరు నమోదు కార్యక్రమాన్ని అంబర్‌పేట్ నియో జకవర్గం పరిధిలో చేపట్టనున్నట్లు జీహెచ్ఎం సీ సర్కిల్–16 డీఎంసీ మారూతీ దివాకర్ తెలి పారు. నియోజకవర్గంలో ఉన్న అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు తమ సిబ్బంది అందుబాటులో ఉండి ఓటరు నమోదు దరఖాస్తులను స్వీకరి స్తారని అన్నారు. సవరణలు సైతం చేపడుతా రన్నారు. అర్హులైన ఓటర్లు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఎమ్మెల్యేకు వర్తక సంఘం కృతజ్ఞతలు

ముషీరాబాద్: రాంనగర్ చేపల మార్కెట్ ప్రధాన మార్గంలో చాలాకాలంగా ఎదురవు తున్న డ్రైనేజీ సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకున్నందుకు రాంనగర్ వర్తక సం ఘం ప్రతినిధులు ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్‌కు కృతజ్ఞతలు తెలిపారు. వ్యాపారులకు ఇబ్బందికరంగా మారిన డ్రైనేజీ సమస్యలను పరిష్కరించాలని కోరిన వెంటనే ఎమ్మెల్యే స్పందించి శాశ్వత ప్రాతిపదికన మురుగు నీటి లీకేజీ సమస్యను పరిష్కరించి నందుకు రాంనగర్ వర్తక సంఘం ప్రతి నిధులు నాల్లా అనిల్‌కుమార్, వేపూర్ రాజ్‌కు మార్, బచ్చు రాజ్‌కుమార్, భూమ్‌పల్లి రవిచారి ఒక ప్రకటనలో ధన్యవాదాలు తెలిపారు. నూతన పైపులైన్ ఏర్పాటుకు సహ కరించిన బీఆర్ఎస్ నేత ముఠా జైసింహ, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

శుభాకాంక్షలు



ముషీరాబాద్: ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ పద వికి నామినే షన్ దాఖలు చేసి పోటీ లేకుండా విజయం సాధిం చనున్న రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత మహేష్‌కుమార్‌గౌడ్‌కు ముషీరాబాద్ నియోజ కవర్గానికి చెందిన ఏఐసీసీ ఫిషర్‌మెన్ సెల్ కార్యదర్శి బిజ్జి శత్రు శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ అధిష్టానం ఆయనకు ఎమ్మెల్సీ పదవి ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శాలువాతో ఘనంగా సత్కరించారు.

క్రీడలతో పరిపూర్ణ ఆరోగ్యం

కాచిగూడ: క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఇవ్వడంతో పాటు పరిపూర్ణ ఆరోగ్యాన్ని పెంపొందిస్తాయని నారాయణగూడ ఇన్ స్పెక్టర్ చంద్రశేఖర్ పేర్కొన్నారు. అఖిల భారత విద్యార్థి పరిషత్ విద్యానగర్ జిల్లా ఆధ్వర్యంలో స్వామి వివేకానంద, నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని పురస్క రించుకుని గురువారం నారాయణగూడ కేశవ మెమోరియల్ స్కూల్‌లో నిర్వహిం చిన కబడ్డీ పోటీలను ఆయన ప్రారంభిం చారు. విద్యార్థుల్లో దాగిన క్రీడా నైపుణ్యాన్ని వెలుగులోకి తీసుకురావడా నికి ఇలాంటి క్రీడా పోటీలు ఎంతగానో దోహదం చేస్తాయని చెప్పారు. కార్యక్ర మంలో డాక్టర్ శంకర్, డాక్టర్ రామకృష్ణ, ఏబీవీపీ విద్యానగర్ జిల్లా కన్వీనర్ హరిప్ర సాద్, లా ఫోరం రాష్ట్ర కన్వీనర్ కొండ సాయి ప్రసాద్‌గౌడ్, వినయ్, సాయి తేజ, శశి, అరుణ్, యశ్వంత్, ప్రేమ్, రేవంత్, సాయి చరణ్, తదితరులు పాల్గొన్నారు.

రాంనగర్ డివిజన్‌ను అన్ని విధాలా అభివృద్ధి చేస్తా

కార్పొరేటర్ రవిచారి



పాలమూరు బస్తీలో కార్పొరేటర్‌ను సన్మానిస్తున్న స్థానికులు

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: రాంనగర్ డివిజన్‌ను అన్ని విధాలా అభివృద్ధి చేస్తానని కార్పొరేటర్ కె.రవిచారి అన్నారు. గురువారం బాగ్‌లింపంప ల్లిలోని పాలమూరు బస్తీలో కేంద్ర మం త్రి జి.కిషన్‌రెడ్డి నిధులతో బోర్‌వెల్‌ను ప్రారంభించారు. అనంతరం రవిచారి మాట్లాడుతూ... స్థానికులకు ఎలాంటి సమస్యలు ఉన్నా నేరుగా తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఇప్పటికే డివిజన్‌లో అనేక ప్రాంతాలను పర్యటిం చి సమస్యలు అడిగి తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నానని తెలి పారు. కార్యక్రమంలో బస్తీ నాయకులు శ్రీను, వీరయ్య, అంజనేయులు, రవి తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికల్లో మున్నూరు కాపులకు టిక్కెట్లు ఇవ్వాలి



గీతను సత్కరిస్తున్న వెంకటేశ్వర్‌రావు

కాచిగూడ: త్వరలో జరుగనున్న పార్ల మెంట్ ఎన్నికల్లో మున్నూరు కాపులకు జనాభా ప్రాతిపదికన టికెట్లు కేటాయిం చాలని తెలంగాణ రాష్ట్ర మున్నూరుకాపు మహాసభ అధ్యక్షుడు మణికొండ వెంక టేశ్వర్ రావు ప్రధాన రాజకీయ పార్టీ లను డిమాండ్ చేశారు. గురువారం కాచి గూడలోని మున్నూరుకాపు మహాసభ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలే కరుల సమావేశంలో ఆయన మాట్లాడు తూ... తెలంగాణలో అత్యధిక జనాభా కల్గిన మున్నూరుకాపులకు ప్రాధాన్యత ఇచ్చిన పార్టీలకే మున్నూరుకాపుల మద్దతు ఉంటుందని అన్నారు. ఈ నెల 21వ తేదీన కాచిగూడలోని మున్నూరు కాపు భవన్, మ్యాడం అంజయ్య హాల్‌లో మున్నూరు కాపు వివాహ పరి చయ వేదికను నిర్వహిస్తున్నట్లు తెలి పారు. మున్నూరు కాపులకు పార్టీల పరంగా, ప్రభుత్వ పరంగా ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, ఇవ్వాలని కోరారు. పేద మున్నూరుకాపు రైతులకు వ్యవసాయ పనిముట్లు, ఎరువులు, విత్తనాలు సబ్సిడీతో ఇవ్వాలని అన్నారు. ఈ సందర్భంగా మహిళ అధ్యక్షురాలిగా నూతనంగా నియమితులైన గీతను ఘనంగా సత్కరించి అభినందించారు. నేతలు గోపాల రాధాకృష్ణ, కొమ్ము శ్రీని వాస్, సురేష్ బాబు, మణికొండ రమేష్, కట్టేల సుభాష్, హన్మంతరావు, బి.ఆర్. జితేందర్, దయానంద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం



ఎమ్మెల్యే ముఠా గోపాల్‌ను కలసిన వాకర్లు

చిక్కడపల్లి: ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్నట్లు ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ తెలిపారు. గాం ధీనగర్ డివిజన్‌కు చెందిన పలువురు వాకర్లు గురువారం ఎమ్మెల్యేను క్యాంప్ కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భం గా భవాని శ్రీనివాస్ తదితరులు ఎమ్మె ల్యేతో మాట్లాడుతూ... మూడు దశా బ్దాలుగా తాము ఇందిరాపార్కులో వాక ర్లమని వివరించారు. ఇందిరాపార్కులో వాకర్స్ అసోసియేషన్ పేరిట కొందరు ఇష్టం వచ్చినట్లు ప్రవర్తిస్తున్నారని అసోసి యేషకు సజావుగా ఎన్నికలు నిర్వహిం చాలని కోరారు. అదే విధంగా సౌకర్యార్థం పార్కులో ఏర్పాటు చేయించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోపాల్ వారితో మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం సహకరిస్తానని తెలి పారు. కార్యక్రమంలో హనుమాన్‌గౌడ్, రవీందర్, నర్సింగ్‌రావు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సాలూరి వాసురావుకు దర్శక రాజస్వర సార్వభౌమ అవార్డు ప్రదానం



చిక్కడపల్లి: చంద్ర తేజాలయ మ్యూజిక్ అకా డమీ ఆధ్వర్యంలో సీల్‌వెల్ కార్పొరేషన్ సౌజ న్యంతో గురువారం రాత్రి త్యాగరాయ గానస భలో సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా నటసార్వ భౌమ ఎన్టీ రామారావు వర్ధంతి, మిస్సమ్మ సినిమా విడుదలై 69 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మ్యూజిక్ డైరెక్టర్ సాలూరి వాసు రావుకు దర్శక రాజస్వర సార్వభౌమ అవా ర్డును దూరదర్శన్ పూర్వ డైరెక్టర్ పి.మధుసూ దన్‌రావు ప్రదానం చేసి సన్మానించారు. తొలుత నిర్వహించిన సినీసంగీత విభావరిలో గాయనీగాయకులు పాల్గొని ఎంపిక చేసుకున్న చిత్ర గీతాలను శ్రవణానందంగా ఆలపిం చారు. నిర్వహణ సంస్థ అధ్యక్షుడు చంద్రతేజ అధ్యక్షత వహించిన కార్యక్రమంలో విశ్రాంత జడ్జి బి.మధుసూదన్, ప్రముకులు లంకా లక్ష్మీ నారాయణ, లోకం కృష్ణయ్య, మహ్మద్‌రఫీ, వీకే దుర్గ, ఎం.శివకుమార్, రమణాచారి, మోహన్‌గాంధీ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

ముషీరాబాద్: చెట్ల కొమ్మల తొలగింపు, మరమ్మతు పనుల నేపథ్యంలో రామకృష్ణ మఠం 11కేవీ ఫీడర్ పరిధిలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు సైఫాబాద్ డివిజన్ ఏడీఈ ప్రేమానంద్‌పాయ్ తెలిపారు. అరవింద్ నగర్, రిలయన్స్ టవర్స్, ఎన్టీఆర్ స్టేడియం, గణేష్ టెంపుల్ ఏరియా, భద్రుక కాలేజ్, బేక్ జోన్ బేకరీ ఏరియా ప్రాంతాలలో విద్యుత్ ఉండదన్నారు. గాంధీనగర్ 11కేవీ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2 నుం చి సాయంత్రం 4 గంటల వరకు గాంధీనగర్ నాలా, విష్ణు రెసిడెన్సీ, ఏబీసీ బ్లాక్స్, కెనరా బ్యాంక్ పార్కు, కల్పతరు అపార్ట్‌మెంట్, విజయ బ్యాంక్ ఏరియా, మిర్చి బండి ఏరియా, రంగారెడ్డి డీటీఆర్ ఏరియా, దేవి చౌక్ తదితర ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని ఏడీఈ వివరించారు.

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: టీఎస్ఎస్‌పీడీసీఎల్–11 కేవీ ఆజామ్‌బాద్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఉదయం 9.30 నుంచి సాయం త్రం 5 గంటల వరకు విద్యుత్ నిలిపి వేస్తున్నట్లు ఏడీఈ విజయ్‌భా స్కర్ తెలిపారు. రామాలయం ఫీడర్ పరిధిలోని బతుకమ్మ కుంట, న్యూ నల్లకుంట, సిండికేట్ బ్యాంక్, నరేంద్రపార్కు తదితర ప్రాంతాల్లో 9.30 నుంచి 11.30 వరకు, శివం ఫీడర్ పరిధిలో శివం టెంపుల్, టీఆ ర్‌టీ క్వార్టర్స్, ప్రశాంత్‌నగర్, తరుణి సూపర్ మార్కెట్, నర్సింహ బస్తీ, విద్యానగర్ రైల్వే స్టేషన్ తదితర ప్రాంతాల్లో 11.30 నుంచి 1.30 వరకు విద్యుత్ ఉండదన్నారు. డీడీ కాలనీ ఫీడర్ పరిధిలో డీడీ కాలనీ, రాం చంద్రయ్య డిగ్రీ కాలేజ్, గ్లాస్ కో, హిల్‌టన్ కేఫ్ తదితర ప్రాంతాల్లో మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 4.30 వరకు, ఇందిరానగర్ ఫీడర్ పరిధిలో తిలక్‌నగర్ మెయిన్ రోడ్డు, తిలక్‌నగర్ బ్రిడ్జీ, కృష్ణారావు హాస్పటల్ తదితర ప్రాంతాల్లో మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తామని ఏడీఈ వివరించారు.

దేశ భక్తి గీతాల పోటీలకు దరఖాస్తుల ఆహ్వానం

నల్లకుంట: రిపబ్లిక్ డేను పురస్కరించుకొని శ్రీ సాయి శృతి మ్యూజిక్ అకాడమీ ఆధ్వర్యంలో ఆన్‌లైన్‌లో నిర్వహించే దేశ భక్తి గీతాల పోటీలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని అకాడమీ డైరెక్టర్ గౌరీభట్ల వసుధామూర్తి ఓ ప్రకటనలో తెలిపారు. సబ్ జూనియర్స్ విభాగంలో 5 నుంచి 10 ఏళ్ల లోపు, జూనియర్స్ విభాగంలో 11 నుంచి 20 ఏళ్లు, సీనియర్స్ విభాగంలో 21 ఏళ్లు పైబడిన వారంతా ఈ పోటీల్లో పాల్గొ నవచ్చన్నారు. అన్ని వయస్సుల వారికి అవకాశం కల్పించాలనే ఉద్దేశం తో ప్రత్యేక విభాగాలుగా చేసినట్లు వివరించారు. ఆసక్తి కలిగిన వారు ఈ నెల 22వ తేదీలోగా తమ పేర్లు నమోదు చేసుకోవాలని, అలాగే తాము ఆలపించిన ప్రైవేటు దేశ భక్తి గీతాల వీడియో రికార్డింగ్ చేసి పంపించాలని సూచించారు. ఈ పోటీల్లో పాల్గొనే వారికి ప్రశంసా పత్రాలు అందజేస్తామని చెప్పారు. విజేతలకు తాము నిర్వహించే వివిధ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు అవకాశాలు కల్పిస్తామని తెలి పారు. ఆలిండియా రేడియో కళాకారుడు, గోల్డ్‌మెడలిస్ట్ గౌరీభట్ల లక్ష్మ ణామూర్తి పర్యవేక్షణలో నిర్వహించే కార్యక్రమానికి వర్ధమాన గాయ నీమణులు యామిని, నందినిలు ఈవెంట్ మేనేజర్లుగా వ్యవహరి స్తారని చెప్పారు. ఔత్సాహికులు ఫోన్: 83749 27736కు వాట్సాప్ ద్వారా వివరాలు పంపించాలని కోరారు.

ఎఫ్‌సీఐ కన్సల్టేటివ్ కమిటీ సభ్యురాలిగా వరలక్ష్మి




ఎస్.వరలక్ష్మి

కాచిగూడ: తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎఫ్‌సీఐ) కన్సల్టేటివ్ కమిటీ సభ్యురాలిగా ఎస్.వరలక్ష్మిని నియమిస్తూ కేంద్ర ప్రభుత్వ మినిస్ట్రీ ఆఫ్ కన్స్యూమర్ ఎఫైర్స్, ఫుడ్ అండ్ పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ ఉత్త ర్వులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో గురువారం కాచిగూడలో వరలక్ష్మి విలేకరు లతో మాట్లాడుతూ... రెండు దశాబ్దాలుగా వివిధ రంగాలలో తాను అందించిన విశిష్ట సేవలను గుర్తించి ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సభ్యురాలిగా నియమించిందని తెలిపారు. తన నియమకానికి సహకరించిన ప్రజాప్రతినిధులకు, ఉన్నతాధికారు లకు, పార్టీల పెద్దలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు నైపుణ్యాన్ని అందించడానికి, ఆహార భద్రతను మరిం త మెరుగు పరచడానికి, తెలంగాణ రాష్ట్ర ప్రజా పంపిణీ వ్యవస్థను బలోపేతం చేయడమే లక్ష్యంగా పనిచేస్తానని తెలిపారు.

నకిలీ సబ్బుల తయారీ ముఠాపై చర్యలు తీసుకోవాలి: సీపీఎం

ముషీరాబాద్: హైదరాబాద్ నగరంలో నకిలీ మైసూర్ సాండల్ సబ్బు లను తయారు చేస్తున్న ముఠాపై కఠిన చర్యలు తీసుకోవాలని సీపీఎం గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి ఎం.శ్రీనివాస్ డిమాండ్ చేశారు. గురు వారం సీపీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ... నకిలీ మైసూర్ సాండల్ సబ్బులు తయారు చేస్తున్న ముఠా వెనుక బీజేపీ నాయకుల హస్తం ఉందని వారి బండారాన్ని బయటపెట్టాలన్నారు. నాలుగు రోజుల క్రితం మలక్‌పేట పోలీసులు ఇద్దరు బీజేపీ కార్యకర్తలను అరెస్టు చేయగా వీరు కర్ణాట కలోని బీజేపీ రాష్ట్ర నాయకుల ప్రోత్సాహంతోనే ఈ నకిలీ మైసూర్ సాండల్ సబ్బుల తయారీ దందా నడుపుతున్నట్లు కర్ణాటక రాష్ట్ర ఐటీ మంత్రి తెలిపారని మైసూర్ సాండల్ సబ్బుకు తెలంగాణ రాష్ట్రంలో ఎక్కువ ఆదరణ ఉన్న రీత్యా నకిలీవి తయారు చేసి అమ్ముకుంటూ డబ్బులు దండుకుంటున్నారని తెలిపారు. నకిలీ సబ్బుల దందా నడు పుతున్న ముఠా వెనుక ఎవరెవరు ఉన్నారో పూర్తి విచారణ చేపడితే తేట తెల్లం అవుతుందని డిమాండ్ చేశారు.

రైలు కిందపడి వ్యక్తి ఆత్మహత్య



మృతుడు మహ్మద్ షరీఫ్

కాచిగూడ: ఆర్థిక ఇబ్బందులతో ఓ వ్యక్తి రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్న సంఘటన కాచిగూడ రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిం ది. రైల్వే హెడ్ కానిస్టేబుల్ చిమ్నా సమాచారం మేరకు... ఓల్డ్ సిటీ సుల్తాన్‌షాహీ ప్రాంతానికి చెందిన మహ్మద్ షరీఫ్(35) మటన్ షాపులో హలాల్ చేస్తుంటాడు. ఇతనికి భార్య, కుమార్తె ఉన్నారు. ఆర్థిక ఇబ్బందులతో ఇటీవల భార్య పుట్టింకి వెళ్లింది. ఆర్థిక ఇబ్బందుల కారణంగా గురువారం శివరాం పల్లి–ఫలక్‌నుమా రైల్వే స్టేషన్ల మధ్య రైలు కింద పడి ఆత్మహత్య చేసు కున్నాడు. రైల్వే పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రి మార్చురీకి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గుంటూరు కారం సినిమాను అడ్డుకుంటాం

సీపీఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఛాయాదేవి

హిమాయత్‌నగర్: సినిమా డైరెక్టర్ త్రివిక్రమ్‌కు మతి భ్రమించి, గుంటూరు కారం సినిమాలో విలన్ల పేర్లను మార్క్స్, లెనిన్ అని పెట్టాడని, మహో న్నత విప్లవ మేధావులు, కమ్యూనిస్ట్ సిద్ధాంతకర్తలైన మార్క్స్, లెనిన్ పేర్లను విలన్లకు పెట్టడం దుర్మార్గమని సీపీఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఎస్.ఛాయాదేవి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల స్వేచ్ఛ, సమానత్వం, సం తోషం కోసం గొప్ప ఐక్యతతో కూడిన సమాజాన్ని నిర్మించిన అంతర్జా తీయ రాజకీయ సిద్ధాంతకర్తలైన మార్క్స్, లెనిన్ పేర్లను విలన్లకు పెట్టి డైరె క్టర్ త్రివిక్రమ్ వ్యాపార దుర్వినియోగానికి పాల్పడటం సిగ్గుచేటన్నారు. తక్షణమే సినిమాలోని విలన్ల పేర్లను తొలగించేలా సెన్సార్ బోర్డు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ తప్పిదానికి డైరెక్టర్ త్రివిక్రమ్ బేషర తుగా బహిరంగ క్షమాపణలు చెప్పి విలన్ల పేర్లు తొలగించాలని, లేనిపక్షం లో రాష్ట్ర వ్యాప్తంగా గుంటూరు కారం సినిమా ప్రదర్శనలను అడ్డుకుం టామని ఛాయాదేవి హెచ్చరించారు.